# Telugu

| | |
|---|---|
| **Group Number :** | 4 |
| **Group Id :** | 2268958824 |
| **Group Maximum Duration :** | 60 |
| **Group Minimum Duration :** | 60 |
| **Show Attended Group? :** | No |
| **Edit Attended Group? :** | No |
| **Break time :** | 0 |
| **Group Marks :** | 250 |

# Telugu

| | |
|---|---|
| **Section Id :** | 22689514581 |
| **Section Number :** | 1 |
| **Section type :** | Online |
| **Mandatory or Optional :** | Mandatory |
| **Number of Questions :** | 41 |
| **Number of Questions to be attempted :** | 41 |
| **Section Marks :** | 250 |
| **Maximum Instruction Time :** | 0 |
| **Sub-Section Number :** | 1 |
| **Sub-Section Id :** | 22689529148 |
| **Question Shuffling Allowed :** | No |

**Question Id : 226895702445 Question Type : COMPREHENSION Sub Question Shuffling Allowed : Yes Group Comprehension Questions : No Question Pattern Type : NonMatrix**

**Question Numbers : (191 to 194)**

**ఈ కింది గద్యభాగాన్ని చదివి, కింద ఇచ్చిన ప్రశ్నలకు సరైన సమాధానాన్ని ఎన్నుకోండి.**

ఏదైనా ఒకపనిని 'అదేమంత కష్టం కాదు' అని చెప్పడానికి, "అదేం బ్రహ్మవిద్యా!" అంటుంటారు. అసలు 'బ్రహ్మవిద్య' అంటే ఏమిటి? త్రిమూర్తులైన బ్రహ్మ, విష్ణు, మహేశ్వరులలోని బ్రహ్మదేవునికి, బ్రహ్మవిద్యకు ఏ సంబంధమూ లేదు. 'బ్రహ్మము'నకు సంబంధించిన జ్ఞానమే బ్రహ్మవిద్య, పరమాత్మ తత్త్వాన్ని తెలిపేది బ్రహ్మవిద్య. భగవద్గీతకు బ్రహ్మవిద్య అని కూడా పేరుంది. పరబ్రహ్మము యొక్క తత్త్వాన్ని, ప్రముఖ వాగ్గేయకారుడైన అన్నమాచార్యులవారు ఒక కీర్తనలో అద్భుతంగా ఆవిష్కరించారు. అది చాలా ప్రసిద్ధమైన కీర్తన. 'బ్రహ్మమొక్కటే పరబ్రహ్మమొక్కటే' అన్న పల్లవితో సాగుతుంది. చరణాలన్నీ, భగవంతుడు సమదర్శనుడని నిరూపిస్తాయి. శునకము మీద, ఏనుగు మీద కాసే ఎండ ఒకటే, బ్రాహ్మణుడు, చండాలుడు చేరేది ఒకచోటికే (అంటే శ్మశానం అన్నమాట). దుర్గంధం మీద, సుగంధం మీద వీచే గాలి ఒకటే. పాపాత్ములను, పుణ్యాత్ములను రక్షించేది శ్రీ వేంకటేశ్వరుని నామమొక్కటే అని ముగిస్తాడు అన్నమయ్య.

బ్రహ్మవిద్యలో నిష్ణాతులైనవారు రాగద్వేషాలకు అతీతులై ఉంటారు. ఒక రమణ మహర్షి, ఒక శిరిడీ సాయిబాబా, ఒక మదర్ థెరిసా, ఒక అబ్దుల్ కలాం.. వీరి నవ్వు చూడండి. ఎంత స్వచ్ఛంగా ఉంటుందో! అలౌకికమైన ఆనందం ఆ నవ్వుల్లో ప్రతిఫలిస్తూ ఉంటుంది. దాన్ని ఇంగ్లీషులో 'బ్లిస్' అంటారు. దాన్ని సాధించడమే బ్రహ్మజ్ఞానం. ప్రతిజీవిలో భగవంతుడున్నాడని తెలుసుకోవడమే బ్రహ్మవిద్య. పేడపురుగును, రాజహంసను ఒకేదృష్టితో చూడగలిగినవాడే బ్రహ్మవిదుడు. అతడికి దుఃఖమూ, సుఖమూ సమానమే. "దుఃఖేష్వనుద్విగ్నమనాః సుఖేషు విగతస్పృహః వీతరాగ భయక్రోధాః" అని శ్రీకృష్ణపరమాత్మ బ్రహ్మవిదులను నిర్వచించాడు. వారు విజయములకు పొంగరు, దుఃఖములకు క్రుంగరు. సచిన్ టెండూల్కర్ గొప్ప క్రికెట్ క్రీడాకారుడు. సెంచరీ చేసినా, పది పన్నెండు రన్స్ చేసి ఔట్ అయినా, ఒకే హావభావాలు! పసిపాపలా నవ్వుతాడు.

దీనిని అన్నమయ్య మరొక అద్భుతమైన కీర్తనలో వివరించాడు. "తెలిసి మోక్షము, తెలియకున్న బంధము" అన్న కీర్తన అది. నిరాహారియైన యోగికి అమృతమేది? విషమేది? ఫలమొల్లని ధన్యునికి పుణ్యమేది? పాపమేది? శ్రీ వేంకటేశ్వరుని చిత్తములో నిలుపుకున్నవానికి ఆవలేది? ఈవలేది? అని అడుగుతాడు అన్నమాచార్యులు.

కాబట్టి బ్రహ్మజ్ఞానాన్ని పొందాలంటే ముక్కుమూసుకొని తపస్సు చేయనక్కరలేదు, 'సమదృష్టి'ని అలవరుచుకోవాలి. రాగద్వేషాలకు అతీతునిగా ఉండాలి. సుఖదుఃఖాలను ఒకేరీతిగా గ్రహించాలి. తరతమ భేదాలను విడనాడాలి. 'ప్రపంచమంతా ఒకే కుటుంబం' అన్న భావన కలిగి ఉండాలి. "అయం నిజః పరోవేతి గణనా లఘుచేతసాం, ఉదారచరితానాంతు వసుధైక కుటుంబకమ్" అన్నాడు హితోపదేశకర్త. ఎవరు ఏమి చెప్పినా బ్రహ్మము ఒక్కటే. అది సత్యము, శాశ్వతము. నిత్యము, సార్వజనీనము, విశ్వవ్యాప్తము.

**Sub questions**

**Question Number : 191 Question Id : 226895702446 Question Type : MCQ Option Shuffling : No Display Question Number : Yes Is Question Mandatory : No**
**Correct Marks : 5 Wrong Marks : 1**

"అదేమంత బ్రహ్మవిద్యా?" అని ఎప్పుడంటారు?

1. ఆ పని అసాధ్యం అని చెప్పడానికి
2. ఆ పని చాలా సులభం అని చెప్పడానికి
3. బ్రహ్మదేవుని గొప్పతనం సూచించడానికి
4. వేదాంత రహస్యం ప్రకటించడానికి

**Options :**
2268952723538. 1
2268952723539. 2
2268952723540. 3
2268952723541. 4

**Question Number : 192 Question Id : 226895702447 Question Type : MCQ Option Shuffling : No Display Question Number : Yes Is Question Mandatory : No**
**Correct Marks : 5 Wrong Marks : 1**

'బ్రహ్మవిద్య' అని కూడా పిలువబడే గ్రంథం ఏది?

1. బ్రహ్మంగారి కాలజ్ఞానం
2. ఉపనిషత్తులు
3. దేవీభాగవతం
4. భగవద్గీత

**Options :**
2268952723542. 1
2268952723543. 2
2268952723544. 3
2268952723545. 4

**Question Number : 193 Question Id : 226895702448 Question Type : MCQ Option Shuffling : No Display Question Number : Yes Is Question Mandatory : No**
**Correct Marks : 5 Wrong Marks : 1**

అన్నమయ్య కీర్తన 'బ్రహ్మమొక్కటే' దేన్ని నిరూపిస్తుంది?

1. సృష్టికర్త యైన బ్రహ్మదేవుడొకడే అని
2. భగవంతుడు సమదర్శనుడని
3. కులమతాలు ముఖ్యమని
4. వేంకటేశ్వరుడు, బ్రహ్మదేవుడు ఒకరేనని

**Options :**
2268952723546. 1
2268952723547. 2
2268952723548. 3
2268952723549. 4

**Question Number : 194 Question Id : 226895702449 Question Type : MCQ Option Shuffling : No Display Question Number : Yes Is Question Mandatory : No**
**Correct Marks : 5 Wrong Marks : 1**

ఈ గద్యాంశములో సుఖదుఃఖాలకు అతీతునిగా ఈ కిందివారిలో ఎవరిని ఉదాహరించారు?

1. సచిన్ టెండూల్కర్
2. కమల్‌హాసన్
3. శ్రీకృష్ణుడు
4. సత్యహరిశ్చంద్రుడు

**Options :**
2268952723550. 1
2268952723551. 2
2268952723552. 3
2268952723553. 4

| | |
|---|---|
| **Sub-Section Number :** | 2 |
| **Sub-Section Id :** | 22689529149 |
| **Question Shuffling Allowed :** | No |

**Question Id : 226895702450 Question Type : COMPREHENSION Sub Question Shuffling Allowed : Yes Group Comprehension Questions : No Question Pattern Type : NonMatrix**
**Question Numbers : (195 to 198)**

**ఈ కింది గద్య భాగాన్ని చదివి, దిగువన ఇచ్చిన ప్రశ్నలకు సరైన సమాధానాలను గుర్తించండి.**

ఇంద్రియస్పందన జ్ఞానానికి మూలం. కానీ అది ఒక్కటే చాలదు. మానవుడు వేలాది సంవత్సరాల సాంస్కృతిక వారసత్వం ద్వారా సేకరించిన హేతుజ్ఞానాన్ని దినికి మేళవించాలి. భావనలు, నిర్ణయాలు, ప్రతిపాదనలు, నిగమనలు, సూత్రీకరణలు అని బహురూపాలలో హేతుజ్ఞానం ఉంటుంది. మానవుడు అనగా ఒక నిర్దిష్ట సామాజిక పరిస్థితులలో జీవించే మానవుడు అని అర్థం. హేతుజ్ఞానం, సంస్కృతి, వారసత్వాలు మానవుని రెండవ సామాజికస్వభావం అంటారు. వాటితో పాటు భాషకు ప్రత్యేక ప్రాధాన్యం ఉంటుంది. భాష మాటల రూపంలో అనగా చిహ్నాల రూపంలో ఉంటుంది. ప్రతి మాట వెనకా ఎంతో సంచితార్థం ఉంటుంది. సాంస్కృతిక వారసత్వం అంతా మాటలలో నిగూఢంగా ఉంటుంది.

కేవలం ఇంద్రియజ్ఞానానికి మాత్రమే ప్రాధాన్యమిచ్చే, తార్కికజ్ఞానాన్ని నిరాకరించేవారున్నారు. వీరే అనుభవవాదులన్నమాట. ఛాందస, కరుడుగట్టిన మధ్యయుగాలలో తద్వ్యతిరేకమైన అనుభవవాదం, ప్రగతిశీలపాత్ర నిర్వహించిన మాట నిజమే. కానీ, ప్రాచీనసంస్కృతిని విచక్షణాయుతంగా విశ్లేషించే గతితార్కిక ఆలోచనాధోరణి రూపొందిన ఈ కాలంలో అనుభవవాదం అశాస్త్రీయతను సంతరించుకుంటున్నది.

**Sub questions**

**Question Number : 195 Question Id : 226895702451 Question Type : MCQ Option Shuffling : No Display Question Number : Yes Is Question Mandatory : No**
**Correct Marks : 5 Wrong Marks : 1**

అనుభవవాదాన్ని అశాస్త్రీయమంటున్నది.

1. ఆధునిక సంస్కృతి
2. ఇంద్రియ సంస్కృతి
3. తార్కిక సంస్కృతి
4. గతితార్కిక ఆలోచనా సంస్కృతి

**Options :**
2268952723554. 1
2268952723555. 2
2268952723556. 3
2268952723557. 4

**Question Number : 196 Question Id : 226895702452 Question Type : MCQ Option Shuffling : No Display Question Number : Yes Is Question Mandatory : No**
**Correct Marks : 5 Wrong Marks : 1**

రచయిత దేనిని జ్ఞానానికి మూలమని భావించారు?

1. ఇంద్రియస్పందన
2. సామాజికస్పందన
3. అనుభవస్పందన
4. భాషారూపస్పందన

**Options :**
2268952723558. 1
2268952723559. 2
2268952723560. 3
2268952723561. 4

**Question Number : 197 Question Id : 226895702453 Question Type : MCQ Option Shuffling : No Display Question Number : Yes Is Question Mandatory : No**
**Correct Marks : 5 Wrong Marks : 1**

మధ్యయుగాలలో కరుడుగట్టినది ?

1. సంచితార్థం
2. ప్రగతిశీలత
3. అనుభవవాదం
4. మతఛాందసత్వం

**Options :**
2268952723562. 1
2268952723563. 2
2268952723564. 3
2268952723565. 4

**Question Number : 198 Question Id : 226895702454 Question Type : MCQ Option Shuffling : No Display Question Number : Yes Is Question Mandatory : No**
**Correct Marks : 5 Wrong Marks : 1**

మానవుని రెండవ సామాజికస్వభావమని చెప్పబడేవి?

1. నిగూఢత, స్పందన, సమాజం
2. విచక్షణ, ప్రగతి, శాస్త్రీయత
3. సంస్కృతి , భాష, హేతుజ్ఞానం, వారసత్వం
4. తార్కికత, ఇంద్రియజ్ఞానం

**Options :**
2268952723566. 1
2268952723567. 2
2268952723568. 3
2268952723569. 4

| | |
|---|---|
| **Sub-Section Number :** | 3 |
| **Sub-Section Id :** | 22689529150 |
| **Question Shuffling Allowed :** | No |

**Question Id : 226895702455 Question Type : COMPREHENSION Sub Question Shuffling Allowed : Yes Group Comprehension Questions : No Question Pattern Type : NonMatrix**
**Question Numbers : (199 to 202)**

**ఈ కింది గద్యాంశాన్ని చదివి, కింద ఇచ్చిన ప్రశ్నలకు సరైన సమాధానాన్ని ఎంపిక చేయండి.**

నినాదం అంటే, ఒక విధానానికి సంక్షిప్తరూపం అని చెప్పవచ్చును, లేదా ఆ విధానానికి 'పరిచయవ్యాఖ్య' కూడా కావచ్చు. నినాదాలు కూడా సాహిత్యంలో ఒక భాగమే. ఒక నినాదాన్ని సృష్టించాలంటే ఎంతో సమయస్ఫూర్తి, సమకాలీన పరిస్థితులపై అవగాహన కావాలి. అది ప్రజలలో స్ఫూర్తి నింపాలి. దేశభక్తిని రగిలించాలి. జాతీయసమైక్యతకు ఆలంబనం కావాలి.

మొదటగా మన జాతీయనినాదం 'సత్యమేవ జయతే'ని తీసుకుందాం. మూడుసింహాల జాతీయచిహ్నం క్రింద ఇది లిఖించబడి ఉంటుంది. దీనిని జాతీయనినాదంగా 1950 సం|| జనవరి 26వ తేదీన ఆమోదించారు. 'ఏవ' అంటే సంస్కృత భాషలో 'కేవలం', 'అది మాత్రమే' అని అర్థం. 'సత్యం మాత్రమే జయిస్తుంది' అని ఆ నినాదానికర్థం. దీనికి మూలం ముండకోపనిషత్తులోని ఒక మంత్రం.

స్వాంతంత్ర్య సమరంలో నినాదాలు ప్రముఖపాత్రను పోషించాయి. బ్రిటిష్‌వారిని తరిమికొట్టడానికి ఒక శక్తివంతమైన నినాదం అవసరమైంది. 'గెట్ అవుట్' అని, "రిట్రీట్ అండ్ గో బ్యాక్" అని సి. రాజగోపాలాచారిగారు ప్రతిపాదించారు. ఈ రెండూ గాంధీగారికి నచ్చలేదు. చివరికి 'క్విట్ ఇండియా' అన్న నినాదాన్ని మహాత్ముడు ఖరారు చేశారు.

వివిధ రంగాలలో లబ్ధప్రతిష్ఠులు కొన్ని నినాదాలను మనకు అందించారు. లాల్ బహదూర్‌శాస్త్రిగారి 'జై జవాన్ జై కిసాన్' సైనికులను రైతులను ఉద్దీపింప చేసింది. "కళ కళ కోసం కాదు, ప్రజల కోసం" అన్నారు బళ్ళారి రాఘవ. కొన్ని ప్రముఖకవుల కవిత్వంలోని భాగాలు నినాదాలవుతాయి. శ్రీశ్రీగారి 'కాదేదీ కవితకనర్హం', 'పదండి ముందుకు' అలాంటివే.

'రణన్నినాదం' అంటుంటారు. అంటే యుద్ధస్ఫూర్తిని కలిగించలేదని అర్థం. ఆ పదం తప్పని, 'రణనినాదం' అంటే చాలని కొందరు భాషావేత్తల అభిప్రాయం. కొన్ని నినాదాలను జాగ్రత్తగా వాడాలి. నినాదాలు పలకడం అనే క్రియను 'నినదించటం' అంటారు. ఉదాహరణకు 'అమర్ రహే', 'జిందాబాద్'. వీటిని జాగ్రత్తగా వాడాలి. ఎవరంటేవారు అమరులు కాలేరు. గొప్పవారు, కీర్తిశేషులైనవారికి మాత్రమే ఇది వర్తిస్తుంది. 'జిందాబాద్' అన్నది పర్షియన్ భాషా మూలాలున్న పదం. దీన్ని కూడా గొప్పవారికే వాడాలి. 'జీతే రహో ' అన్నది నినాదం కాదు. అది ఆశీర్వచనం. 'కలకాలం బ్రతుకు' అని దాని అర్థం.

ప్రతి నినాదం ఒక విధానానికి సూచనగా ఉండాలి. ఆ విధానంలోని ముఖ్యాంశాలను అది అతి క్లుప్తంగా చెప్పగలగాలి. అప్పుడే అది ప్రజల గుండెల్లో నిలిచిపోతుంది. దానిలో సాహిత్య విలువలుంటే మరీ మంచిది. 'నా తెలంగాణ కోటిరత్నాల వీణ' అన్నారు దాశరథి. ఇలాంటి నినాదాలు సాహిత్యాన్ని సుసంపన్నం చేస్తాయి. 'గరీబీ హటావో', 'ఇండియా షైనింగ్' లాంటి నినాదాలు రాజకీయమైనవి. అందుకే అవి శాశ్వతంగా నిలబడలేకపోయాయి.

**Sub questions**

**Question Number : 199 Question Id : 226895702456 Question Type : MCQ Option Shuffling : No Display Question Number : Yes Is Question Mandatory : No**
**Correct Marks : 5 Wrong Marks : 1**

ఒక నినాదాన్ని సృష్టించాలంటే ఏమి అవసరం?

1. నాయకత్వం
2. పాండిత్యం
3. సమకాలీన పరిస్థితులపై అవగాహన
4. ప్రజలలో పలుకుబడి

**Options :**
2268952723570. 1
2268952723571. 2
2268952723572. 3
2268952723573. 4

**Question Number : 200 Question Id : 226895702457 Question Type : MCQ Option Shuffling : No Display Question Number : Yes Is Question Mandatory : No**
**Correct Marks : 5 Wrong Marks : 1**

'సత్యమేవ జయతే' అన్న నినాదం దేని నుండి గ్రహించారు?

1. చరిత్ర నుండి
2. రామాయణం నుండి
3. భగవద్గీత నుండి
4. ముండకోపనిషత్తులోని ఒకమంత్రం నుండి

**Options :**
2268952723574. 1
2268952723575. 2
2268952723576. 3
2268952723577. 4

**Question Number : 201 Question Id : 226895702458 Question Type : MCQ Option Shuffling : No Display Question Number : Yes Is Question Mandatory : No**
**Correct Marks : 5 Wrong Marks : 1**

గాంధీజీకి నచ్చిన నినాదం ఏమిటి?

1. స్వరాజ్యం నా జన్మహక్కు
2. క్విట్ ఇండియా
3. ఇంక్విలాబ్ జిందాబాద్
4. జైహింద్

**Options :**
2268952723578. 1
2268952723579. 2
2268952723580. 3
2268952723581. 4

**Question Number : 202 Question Id : 226895702459 Question Type : MCQ Option Shuffling : No Display Question Number : Yes Is Question Mandatory : No**
**Correct Marks : 5 Wrong Marks : 1**

'జై జవాన్ జై కిసాన్' నినాదం వల్ల ఎవరు వెలుగులోకి వచ్చారు.

1. శాస్త్రవేత్తలు
2. రచయితలు
3. ఓటర్లు
4. లాల్ బహదూర్‌శాస్త్రి

**Options :**
2268952723582. 1
2268952723583. 2
2268952723584. 3
2268952723585. 4

| | |
|---|---|
| **Sub-Section Number :** | 4 |
| **Sub-Section Id :** | 22689529151 |
| **Question Shuffling Allowed :** | Yes |

**Question Number : 203 Question Id : 226895702460 Question Type : MCQ Option Shuffling : No Display Question Number : Yes Is Question Mandatory : No**
**Correct Marks : 5 Wrong Marks : 1**

'కత్తి' అనే అర్థాన్ని ఇచ్చే పదాలు.

(A) కబ్బం

(B) ఖడ్గం

(C) అంబరం

(D) కృపాణం

కింద ఇచ్చిన ఐచ్ఛికాల నుండి **సరైన** సమాధానాన్ని గుర్తించండి.

1. (C) మరియు (D)మాత్రమే.
2. (B) మరియు (D)మాత్రమే.
3. (B) మరియు (C)మాత్రమే.
4. (A) మరియు (D)మాత్రమే.

**Options :**
2268952723586. 1
2268952723587. 2
2268952723588. 3
2268952723589. 4

**Question Number : 204 Question Id : 226895702461 Question Type : MCQ Option Shuffling : No Display Question Number : Yes Is Question Mandatory : No**
**Correct Marks : 5 Wrong Marks : 1**

'విద్య'కు వికృతి పదాలు?

(A) విద్దె

(B) విద

(C) విదయ

(D) విద్దియ

కింద ఇచ్చిన ఐచ్ఛికాల నుండి **సరైన** సమాధానాన్ని ఎంచుకోండి.

1. (A) మరియు (B) మాత్రమే.
2. (A) మరియు (D) మాత్రమే.
3. (B) మరియు (D) మాత్రమే.
4. (A) మరియు (C) మాత్రమే.

**Options :**
2268952723590. 1
2268952723591. 2
2268952723592. 3
2268952723593. 4

**Question Number : 205 Question Id : 226895702462 Question Type : MCQ Option Shuffling : No Display Question Number : Yes Is Question Mandatory : No**
**Correct Marks : 5 Wrong Marks : 1**

తెలుగు వ్యాకరణంలో 'పురుష'లు ఈ విధంగా ఉంటాయి?

(A) అధమ పురుష

(B) ఉత్తమ పురుష

(C) మధ్యమ పురుష

(D) ప్రథమ పురుష

(E) సహస్ర పురుష

కింద ఇచ్చిన ఐచ్ఛికాల నుండి సరైన సమాధానాన్ని గుర్తించండి.

1. (E) మరియు (A) మాత్రమే.
2. (D), (E) మరియు (A) మాత్రమే.
3. (B), (C) మరియు (D) మాత్రమే .
4. (B) మరియు (A) మాత్రమే.

**Options :**
2268952723594. 1
2268952723595. 2
2268952723596. 3
2268952723597. 4

**Question Number : 206 Question Id : 226895702463 Question Type : MCQ Option Shuffling : No Display Question Number : Yes Is Question Mandatory : No**
**Correct Marks : 5 Wrong Marks : 1**

క్రింది వాటిలో భాషాభాగాలు

(A) నామవాచకాలు

(B) సర్వనామాలు

(C) క్రియలు

(D) అవ్యయాలు

(E) విశేషణాలు

దిగువ ఇవ్వబడిన ఐచ్ఛికాల నుండి సరైన సమాధానాన్ని ఎంచుకోండి.

1. (B) మరియు (C) మాత్రమే.
2. (D) మరియు (E) మాత్రమే.
3. (A), (B) మాత్రమే.
4. (A), (B), (C), (D) మరియు (E) మాత్రమే.

**Options :**
2268952723598. 1
2268952723599. 2
2268952723600. 3
2268952723601. 4

**Question Number : 207 Question Id : 226895702464 Question Type : MCQ Option Shuffling : No Display Question Number : Yes Is Question Mandatory : No**
**Correct Marks : 5 Wrong Marks : 1**

ఈ కింది వాటిలో తెలుగుపదం కానిది ఏది?

1. రస్తా
2. తెరువు
3. త్రోవ
4. బాట

**Options :**
2268952723602. 1
2268952723603. 2
2268952723604. 3
2268952723605. 4

**Question Number : 208 Question Id : 226895702465 Question Type : MCQ Option Shuffling : No Display Question Number : Yes Is Question Mandatory : No**
**Correct Marks : 5 Wrong Marks : 1**

ఆధునిక భాషావేత్తలు దీని ఆధారంగా భాషలను విశ్లేషించారు ?

1. వర్ణం
2. సంధి
3. పదం
4. వాక్యం

**Options :**
2268952723606. 1
2268952723607. 2
2268952723608. 3
2268952723609. 4

**Question Number : 209 Question Id : 226895702466 Question Type : MCQ Option Shuffling : No Display Question Number : Yes Is Question Mandatory : No**
**Correct Marks : 5 Wrong Marks : 1**

**జాబితా-I** తో **జాబితా-II**ని జతపర్చండి.

| **జాబితా-I** | **జాబితా-II** |
|---|---|
| (A) జాషువా | (I) విజయశ్రీ |
| (B) కాటూరి | (II) గుడిగంటలు |
| (C) తుమ్మల | (III) గబ్బిలం |
| (D) జంధ్యాల పాపయ్యశాస్త్రి | (IV) మహాత్మకథ |

దిగువ ఇవ్వబడిన ఐచ్ఛికాల నుండి సరైన సమాధానాన్ని ఎంచుకోండి:

1. (A) - (III), (B) - (IV), (C) - (II), (D) - (I)
2. (A) - (III), (B) - (IV), (C) - (I), (D) - (II)
3. (A) - (III), (B) - (II), (C) - (IV), (D) - (I)
4. (A) - (III), (B) - (I), (C) - (IV), (D) - (II)

**Options :**
2268952723610. 1
2268952723611. 2
2268952723612. 3
2268952723613. 4

**Question Number : 210 Question Id : 226895702467 Question Type : MCQ Option Shuffling : No Display Question Number : Yes Is Question Mandatory : No**
**Correct Marks : 5 Wrong Marks : 1**

ఎర్రన రచనలు కానివి?

(A) కుమారసంభవం

(B) పలనాటి వీరచరిత్ర

(C) హరివంశం

(D) వీరభద్రవిజయం

(E) నృసింహపురాణం

దిగువ ఇవ్వబడిన ఐచ్ఛికాల నుండి సరైన సమాధానాన్ని ఎంచుకోండి.

1. (C) మరియు (E) మాత్రమే.
2. (D)మరియు (C) మాత్రమే.
3. (A), (B) మరియు (D) మాత్రమే
4. (A) మరియు (C) మాత్రమే.

**Options :**
2268952723614. 1
2268952723615. 2
2268952723616. 3
2268952723617. 4

**Question Number : 211 Question Id : 226895702468 Question Type : MCQ Option Shuffling : No Display Question Number : Yes Is Question Mandatory : No**
**Correct Marks : 5 Wrong Marks : 1**

**జాబితా-I**తో **జాబితా-II**ని జతపర్చండి.

| **జాబితా-I** | **జాబితా-II** |
|---|---|
| (A) విద్య | (I) ఆశ్చర్యం |
| (B) లచ్చి | (II) సిరి |
| (C) అచ్చెరువు | (III) విద్దె |
| (D) శ్రీ | (IV) లక్ష్మి |

దిగువ ఇవ్వబడిన ఐచ్ఛికాల నుండి సరైన సమాధానాన్ని ఎంచుకోండి.

1. (A) - (IV), (B) - (II), (C) - (III), (D) - (I)
2. (A) - (III), (B) - (IV), (C) - (I), (D) - (II)
3. (A) - (II), (B) - (I), (C) - (IV), (D) - (III)
4. (A) - (I), (B) - (III), (C) - (II), (D) - (IV)

**Options :**
2268952723618. 1
2268952723619. 2
2268952723620. 3
2268952723621. 4

**Question Number : 212 Question Id : 226895702469 Question Type : MCQ Option Shuffling : No Display Question Number : Yes Is Question Mandatory : No**
**Correct Marks : 5 Wrong Marks : 1**

ప్రాచీన తెలుగుభాష వర్ణమాలలో అచ్చులు, హల్లులు ఎన్ని?

1. 10 అచ్చులు, 23 హల్లులు
2. 15 అచ్చులు, 23 హల్లులు
3. 10 అచ్చులు, 26 హల్లులు
4. 16 అచ్చులు, 23 హల్లులు

**Options :**
2268952723622. 1
2268952723623. 2
2268952723624. 3
2268952723625. 4

**Question Number : 213 Question Id : 226895702470 Question Type : MCQ Option Shuffling : No Display Question Number : Yes Is Question Mandatory : No**
**Correct Marks : 5 Wrong Marks : 1**

**జాబితా-I**తో **జాబితా-II**ని సరిపోల్చండి

| **జాబితా-I** | **జాబితా-II** |
|---|---|
| (A) భయానకం | (I)శమం |
| (B) బీభత్సం | (II) భయం |
| (C) అద్భుతం | (III) జుగుప్స |
| (D) శాంతం | (IV) విస్మయం |

దిగువ ఇచ్చిన ఐచ్చికాల నుండి సరైన సమాధానాన్ని ఎంచుకోండి.

1. (A) - (II), (B) - (III), (C) - (IV), (D) - (I)
2. (A) - (II), (B) - (III), (C) - (I), (D) - (IV)
3. (A) - (II), B - (IV), (C) - (III), (D) - (I)
4. (A) - (I), (B) - (II), (C) - (III), (D) - (IV)

**Options :**
2268952723626. 1
2268952723627. 2
2268952723628. 3
2268952723629. 4

**Question Number : 214 Question Id : 226895702471 Question Type : MCQ Option Shuffling : No Display Question Number : Yes Is Question Mandatory : No**
**Correct Marks : 5 Wrong Marks : 1**

**జాబితా-I**తో **జాబితా-II**ని జతపర్చండి.

| **జాబితా-I** | **జాబితా-II** |
|---|---|
| (A) సోమవారం | (I) భౌమవారం |
| (B) మంగళవారం | (II) బృహస్పతివారం |
| (C) బుధవారం | (III) సౌమ్యవారం |
| (D) గురువారం | (IV) ఇందువారం |

దిగువ ఇవ్వబడిన ఐచ్చికాల నుండి సరైన సమాధానాన్ని ఎంచుకోండి.

1. (A) - (I), (B) - (II), (C) - (III), (D) - (IV)
2. (A) - (IV), (B) - (II), (C) - (III), (D) - (I)
3. (A) - (II), (B) - (III), (C) - (IV), (D) - (I)
4. (A) - (IV), (B) - (I), (C) - (III), (D) - (II)

**Options :**
2268952723630. 1
2268952723631. 2
2268952723632. 3
2268952723633. 4

**Question Number : 215 Question Id : 226895702472 Question Type : MCQ Option Shuffling : No Display Question Number : Yes Is Question Mandatory : No**
**Correct Marks : 5 Wrong Marks : 1**

రామాయణం లోని ఈ క్రింది సంఘటనల వరుస క్రమాన్ని తెలపండి

(A) రామలక్ష్మణుల జననం

(B) పుత్రకామేష్ఠి యాగం

(C) సీతావియోగం

(D) రావణవధ

(E) సముద్రంలో సేతువు నిర్మాణం

దిగువ ఇవ్వబడిన ఐచ్ఛికాల నుండి సరైన సమాధానాన్ని ఎంచుకోండి:

1. (A), (E), (B), (C), (D)
2. (D), (B), (E), (A), (C)
3. (C), (A), (E), (B), (D)
4. (B), (A), (C), (E), (D)

**Options :**
2268952723634. 1
2268952723635. 2
2268952723636. 3
2268952723637. 4

**Question Number : 216 Question Id : 226895702473 Question Type : MCQ Option Shuffling : No Display Question Number : Yes Is Question Mandatory : No**
**Correct Marks : 5 Wrong Marks : 1**

భక్తరామదాసు అసలు పేరు?

1. అక్కినేని నాగార్జున
2. కంచర్ల గోపన్న
3. కబీర్ దాస్
4. భద్రాచల రామదాసు

**Options :**
2268952723638. 1
2268952723639. 2
2268952723640. 3
2268952723641. 4

**Question Number : 217 Question Id : 226895702474 Question Type : MCQ Option Shuffling : No Display Question Number : Yes Is Question Mandatory : No**
**Correct Marks : 5 Wrong Marks : 1**

వృద్ధిసంధి ప్రకారం వృద్ధులనగా ....

(A) ఐ

(B) ఔ

(C) ఏ

(D) ఓ

(E) అ

దిగువ ఇవ్వబడిన ఐచ్ఛికాల నుండి సరైన సమాధానాన్ని ఎంచుకోండి.

1. (D) మరియు (B) మాత్రమే.
2. (A) మరియు (B) మాత్రమే.
3. (C) మరియు (D)మాత్రమే.
4. (E) మరియు (A) మాత్రమే.

**Options :**
2268952723642. 1
2268952723643. 2
2268952723644. 3
2268952723645. 4

**Question Number : 218 Question Id : 226895702475 Question Type : MCQ Option Shuffling : No Display Question Number : Yes Is Question Mandatory : No**
**Correct Marks : 5 Wrong Marks : 1**

దానం _________ పుణ్యం కలుగుతుంది. (ఖాళీలో సరైన పదం)

(A) యొక్క

(B) గురించి

(C) కొరకు

(D) కై

(E) చేత

దిగువ ఇవ్వబడిన ఐచ్ఛికాల నుండి సరైన సమాధానాన్ని ఎంచుకోండి.

1. (A) మాత్రమే.
2. (C) మరియు (D) మాత్రమే.
3. (E) మాత్రమే.
4. (A), (B), (C) మరియు (D).

**Options :**
2268952723646. 1
2268952723647. 2
2268952723648. 3
2268952723649. 4

**Question Number : 219 Question Id : 226895702476 Question Type : MCQ Option Shuffling : No Display Question Number : Yes Is Question Mandatory : No**
**Correct Marks : 5 Wrong Marks : 1**

తెలుగు సంవత్సరంలో పండుగలు ఏ క్రమమంలో వస్తాయి ?

(A) సంక్రాంతి

(B) శ్రీ కృష్ణాష్టమి

(C) శ్రీ రామనవమి

(D) మహాశివరాత్రి

(E) ఉగాది

దిగువ ఇచ్చిన ఐచ్ఛికాల నుండి సరైన సమాధానాన్ని ఎంచుకోండి.

1. (E), (C), (B), (A), (D).
2. (B), (D), (C), (A), (E)
3. (E), (A), (C), (B), (D).
4. (D), (A), (C), (B), (E)

**Options :**
2268952723650. 1
2268952723651. 2
2268952723652. 3
2268952723653. 4

**Question Number : 220 Question Id : 226895702477 Question Type : MCQ Option Shuffling : No Display Question Number : Yes Is Question Mandatory : No**
**Correct Marks : 5 Wrong Marks : 1**

భారతస్వాతంత్ర్యంలో కీలకఘట్టాలను వరుసక్రమంలో పేర్చండి

(A) సహాయ నిరాకరణోద్యమం

(B) సిపాయిల తిరుగుబాటు

(C) సైమన్ గో బ్యాక్ ఉద్యమం

(D) క్విట్ ఇండియా ఉద్యమం

(E) దండి సత్యాగ్రహం

దిగువ ఇచ్చిన ఐచ్ఛికాల నుండి సరైన సమాధానాన్ని ఎంచుకోండి.

1. (A), (B), (C), (D), (E)
2. (B), (C), (E), (A), (D)
3. (B), (A), (E), (C), (D)
4. (D), (A), (C), (B), (E)

**Options :**
2268952723654. 1
2268952723655. 2
2268952723656. 3
2268952723657. 4

**Question Number : 221 Question Id : 226895702478 Question Type : MCQ Option Shuffling : No Display Question Number : Yes Is Question Mandatory : No**
**Correct Marks : 5 Wrong Marks : 1**

సినిమా పాటలు రాసి ప్రసిద్ధి చెందటం కాక, అత్యంత ప్రతిష్ఠాత్మకమైన జ్ఞానపీఠ  పురస్కారాన్ని పొందిన తెలుగుకవి ఈ క్రిందివారిలో ఎవరు?

1. కవిసమ్రాట్ విశ్వనాథ సత్యనారాయణ
2. శ్రీరంగం శ్రీనివాసరావు
3. డా. సి. నారాయణరెడ్డి
4. సిరివెన్నెల సీతారామశాస్త్రి

**Options :**
2268952723658. 1
2268952723659. 2
2268952723660. 3
2268952723661. 4

**Question Number : 222 Question Id : 226895702479 Question Type : MCQ Option Shuffling : No Display Question Number : Yes Is Question Mandatory : No**
**Correct Marks : 5 Wrong Marks : 1**

'సత్యహరిశ్చంద్ర' కథలో ఈ సంఘటనలు ఏ క్రమంలో జరిగాయి?

(A) హరిశ్చంద్రుడు విశ్వామిత్రునికి రాజ్యం దానం చేసి, యాగధనం ఋణపడుట

(B) హంతకురాలిగా ముద్రపడిన భార్య చంద్రమతిని హరిశ్చంద్రుడు తల నరుకుతుండగా శివుడు ప్రత్యక్షమై రక్షించుట

(C) ఇంద్రసభలో వశిష్ఠ, విశ్వామిత్రుల వాగ్వాదం

(D) హరిశ్చంద్రుడు కాశీలో భార్యను, తనను తాను అమ్ముకొని అప్పు తీర్చుట

(E) విశ్వామిత్రుడు హరిశ్చంద్రునితో అబద్ధం చెప్పిస్తానని ప్రతిజ్ఞ

దిగువ  ఇచ్చిక ఐచ్ఛికాల నుండి సరైన సమాధానాన్ని ఎంచుకోండి.

1. (A), (C), (B), (E), (D)
2. (C), (E), (A), (D), (B)
3. (D), (A), (C), (E), (B)
4. (B), (A), (C), (E), (D)

**Options :**
2268952723662. 1
2268952723663. 2
2268952723664. 3
2268952723665. 4

**Question Number : 223 Question Id : 226895702480 Question Type : MCQ Option Shuffling : No Display Question Number : Yes Is Question Mandatory : No**
**Correct Marks : 5 Wrong Marks : 1**

"కొంతమంది కుర్రవాళ్ళు పుట్టుకతో వృద్ధులు" అన్న కవి ఎవరు?

1. దాశరథి
2. దేవులపల్లి కృష్ణశాస్త్రి
3. శ్రీశ్రీ
4. చంద్రబోస్

**Options :**
2268952723666. 1
2268952723667. 2
2268952723668. 3
2268952723669. 4

**Question Number : 224 Question Id : 226895702481 Question Type : MCQ Option Shuffling : No Display Question Number : Yes Is Question Mandatory : No**
**Correct Marks : 5 Wrong Marks : 1**

ఈ కింది **జాబితా-I** తో **జాబితా-II** ని జతపర్చండి.

| **జాబితా-I** | **జాబితా-II** |
|---|---|
| (A) ఓష్ఠ్యం | (I) త |
| (B) దంత్యం | (II) ఛ |
| (C) తాలవ్యం | (III) జ |
| (D) కంఠ్యం | (IV) బ |

దిగువ ఇచ్చిన ఐచ్ఛికాల నుండి సరైన సమాధానాన్ని ఎంచుకోండి.

1. (A) - (I), (B) - (III), (C) - (IV), (D) - (II)
2. (A) - (II), (B) - (I), (C) - (IV), (D) - (III)
3. (A) - (IV), (B) - (I), (C) - (II), (D) - (III)
4. (A) - (III), (B) - (II), (C) - (I), (D) - (IV)

**Options :**
2268952723670. 1
2268952723671. 2
2268952723672. 3
2268952723673. 4

**Question Number : 225 Question Id : 226895702482 Question Type : MCQ Option Shuffling : No Display Question Number : Yes Is Question Mandatory : No**
**Correct Marks : 5 Wrong Marks : 1**

ఈ కింది జాబితా-Iతో జాబితా-IIని జతపర్చండి.

| **జాబితా-I** | **జాబితా-II** |
|---|---|
| (A) నవీన్ | (I) అసమర్థుని జీవనయాత్ర |
| (B) గోపీచంద్ | (II) చివరకు మిగిలేది |
| (C) రావి శాస్త్రి | (III) అల్పజీవి |
| (D) బుచ్చిబాబు | (IV) అంపశయ్య |

దిగువ ఇచ్చిన ఐచ్ఛికాల నుండి సరైన సమాధానాన్ని ఎంచుకోండి.

1. (A) - (IV), (B) - (III), (C) - (II), (D) - (I)
2. (A) - (IV), (B) - (III), (C) - (I), (D) - (II)
3. (A) - (IV), (B) - (I), (C) - (III) , D - (II)
4. (A) - (IV), (B) - (I), (C) - (II), (D) - (III)

**Options :**
2268952723674. 1
2268952723675. 2
2268952723676. 3
2268952723677. 4

**Question Number : 226 Question Id : 226895702483 Question Type : MCQ Option Shuffling : No Display Question Number : Yes Is Question Mandatory : No**
**Correct Marks : 5 Wrong Marks : 1**

ప వర్గ అక్షరాల వరుసక్రమం.

(A) మ

(B) భ

(C) ప

(D) బ

(E) ఫ

దిగువ ఇచ్చిన ఐచ్ఛికాల నుండి సరైన సమాధానాన్ని ఎంచుకోండి.

1. (C), (E), (B) , (D), (A) .
2. (A), (C), (D), (E), (B)
3. (E), (D), (C), (B), (A)
4. (C), (E), (D), (B), (A)

**Options :**
2268952723678. 1
2268952723679. 2
2268952723680. 3
2268952723681. 4

**Question Number : 227 Question Id : 226895702484 Question Type : MCQ Option Shuffling : No Display Question Number : Yes Is Question Mandatory : No**
**Correct Marks : 5 Wrong Marks : 1**

ఆధునికకాలంలోని కవిత్వధోరణుల వరుస

(A) విప్లవకవిత్వం

(B) అభ్యుదయకవిత్వం

(C) దళితవాద  సాహిత్యం

(D) భావకవిత్వం

(E) ముస్లిం - మైనార్టీవాద  కవిత్వం

దిగువ ఇచ్చిన ఐచ్ఛికాల నుండి సరైన సమాధానాన్ని ఎంచుకోండి.

1. (D), (A), (C) , (E) , (B)
2. (A), (C),  (D), (E), (B)
3. (D), (E), (B), (A), (C)
4. (D), (B), (A), (C) , (E)

**Options :**
2268952723682. 1
2268952723683. 2
2268952723684. 3
2268952723685. 4

**Question Number : 228 Question Id : 226895702485 Question Type : MCQ Option Shuffling : No Display Question Number : Yes Is Question Mandatory : No**
**Correct Marks : 5 Wrong Marks : 1**

గుణసంధికి ఉదాహరణ

(A) దేవేంద్రుడు

(B) ఏకైక

(C) సూర్యోదయం

(D) కవీంద్రుడు

(E) రామాలయం

దిగువ ఇచ్చిన ఐచ్ఛికాల నుండి సరైన సమాధానాన్ని ఎంచుకోండి.

1. (A) మరియు (C) మాత్రమే.
2. (D) మరియు (E) మాత్రమే.
3. (B) మాత్రమే
4. (E) మాత్రమే.

**Options :**
2268952723686. 1
2268952723687. 2
2268952723688. 3
2268952723689. 4

**Question Number : 229 Question Id : 226895702486 Question Type : MCQ Option Shuffling : No Display Question Number : Yes Is Question Mandatory : No**
**Correct Marks : 5 Wrong Marks : 1**

'అష్టదిగ్గజాలు' అని పేరుపొందిన ఈ క్రింది కవులలో క్రమముగా ఎవరు?

(A) ధూర్జటి

(B) పింగళి సూరన

(C) తెనాలి రామకృష్ణుడు

(D) నంది తిమ్మన

(E) రామరాజభూషణుడు

దిగువ ఇచ్చిన ఐచ్ఛికాల నుండి సరైన సమాధానాన్ని ఎంచుకోండి.

1. (D), (A), (E), (B), (C)
2. (B), (C), (D), (A), (E)
3. (E), (D), (A), (B), (C)
4. (C), (B), (A), (D), (E)

**Options :**
2268952723690. 1
2268952723691. 2
2268952723692. 3
2268952723693. 4

**Question Number : 230 Question Id : 226895702487 Question Type : MCQ Option Shuffling : No Display Question Number : Yes Is Question Mandatory : No**
**Correct Marks : 5 Wrong Marks : 1**

శ్రీనాథుని కృతుల వరుస

(A) శాలివాహన సప్తశతి

(B) కాశీఖండం

(C) భీమఖండం

(D) మరుత్తరాట్చరిత్ర

(E) శృంగారనైషధం

దిగువ ఇచ్చిన ఐచ్చికాల నుండి సరైన సమాధానాన్ని ఎంచుకోండి.

1. (D), (A), (B), (C), (E)
2. (A), (C),(B), (E), (D)
3. (D), (A), (E), (C), (B)
4. (A), (B), (C), (D), (E)

**Options :**
2268952723694. 1
2268952723695. 2
2268952723696. 3
2268952723697. 4

**Question Number : 231 Question Id : 226895702488 Question Type : MCQ Option Shuffling : No Display Question Number : Yes Is Question Mandatory : No**
**Correct Marks : 5 Wrong Marks : 1**

తెనాలి రామకృష్ణుని రచనలు కానివి

(A) పాండురంగ మాహాత్మ్యం

(B) కళాపూర్ణోదయం

(C) ఉద్భటారాధ్య చరిత్ర

(D) గబ్బిలం

(E) కూనలమ్మ పదాలు

దిగువ ఇచ్చిన ఐచ్చికాల నుండి సరైన సమాధానాన్ని ఎంచుకోండి.

1. (A), (D),  (C) మాత్రమే.
2. (C), (E), (B) మాత్రమే.
3. (B), (A), (D) మాత్రమే
4. (B), (D), (E) మాత్రమే.

**Options :**
2268952723698. 1
2268952723699. 2
2268952723700. 3
2268952723701. 4

**Question Number : 232 Question Id : 226895702489 Question Type : MCQ Option Shuffling : No Display Question Number : Yes Is Question Mandatory : No**
**Correct Marks : 5 Wrong Marks : 1**

డా. సి. నారాయణరెడ్డిగారి రచనలు

(A) నాగార్జునసాగరం

(B) మంజీరనాదాలు

(C) జీవనయాత్ర

(D) విశ్వంభర

(E) నా గోదావరి

దిగువ ఇచ్చిన ఐచ్ఛికాల నుండి సరైన సమాధానాన్ని ఎంచుకోండి.

1. (E), మరియు (D), (C) మాత్రమే.
2. (A), మరియు (B), (E) మాత్రమే.
3. (C) , (D) మాత్రమే
4. (A) మరియు (D) మాత్రమే.

**Options :**
2268952723702. 1
2268952723703. 2
2268952723704. 3
2268952723705. 4

**Question Number : 233 Question Id : 226895702490 Question Type : MCQ Option Shuffling : No Display Question Number : Yes Is Question Mandatory : No**
**Correct Marks : 5 Wrong Marks : 1**

ఈ కింద ఇచ్చిన జాబితా Iని జాబితా IIతో జతపర్చండి.

| జాబితా - I | జాబితా - II |
|---|---|
| (A) హరికథా పితామహుడు | (I) అన్నమయ్య |
| (B) ఆంధ్రకవితా పితామహుడు | (II) ఆదిభట్ల నారాయణదాసు |
| (C) పదకవితా పితామహుడు | (III) ధర్మవరం రామకృష్ణమాచార్యులు |
| (D) ఆంధ్రనాటక పితామహుడు | (IV) పెద్దన |

దిగువ ఇచ్చిన ఐచ్ఛికాల నుండి సరైన సమాధానాన్ని ఎంచుకోండి.

1. (A) - (IV), (B) - (I), (C) - (III), (D) - (II)
2. (A) - (II), (B) - (III), (C) - (I), (D) - (IV)
3. (A) - (III), (B) - (II), (C) - (I), (D) - (IV)
4. (A) - (II), (B) - (IV), (C) - (I), (D) - (III)

**Options :**
2268952723706. 1
2268952723707. 2
2268952723708. 3
2268952723709. 4

**Question Number : 234 Question Id : 226895702491 Question Type : MCQ Option Shuffling : No Display Question Number : Yes Is Question Mandatory : No**
**Correct Marks : 5 Wrong Marks : 1**

**జాబితా-I**తో **జాబితా-II**ని జతపర్చండి.

| **జాబితా-I** | **జాబితా-II** |
|---|---|
| (A) గోండులు | (I) మామిడి నృత్యం |
| (B) కొండరెడ్లు | (II) నెమలి నృత్యం |
| (C) ఖోండులు | (III) గుసాడి నృత్యం |
| (D) అరకు | (IV) ధింసా నృత్యం |

దిగువ ఇచ్చిన ఐచ్ఛికాల నుండి సరైన సమాధానాన్ని ఎంచుకోండి.

1. (A) - (III), (B) - (I), (C) - (II), (D) - (IV)
2. (A) - (III), (B) - (II), (C) - (IV), (D) - (I)
3. (A) - (II), (B) - (IV), (C) - (I), (D) - (III)
4. (A) - (I), (B) - (III), (C) - (IV), (D) - (II)

**Options :**
2268952723710. 1
2268952723711. 2
2268952723712. 3
2268952723713. 4

**Question Number : 235 Question Id : 226895702492 Question Type : MCQ Option Shuffling : No Display Question Number : Yes Is Question Mandatory : No**
**Correct Marks : 5 Wrong Marks : 1**

రామాయణాన్ని తెలుగులో రాసిన రచయిత్రి

1. మొల్ల
2. రంగాజమ్మ
3. ముప్పాళ రంగనాయకమ్మ
4. మీరాబాయి

**Options :**
2268952723714. 1
2268952723715. 2
2268952723716. 3
2268952723717. 4

**Question Number : 236 Question Id : 226895702493 Question Type : MCQ Option Shuffling : No Display Question Number : Yes Is Question Mandatory : No**
**Correct Marks : 5 Wrong Marks : 1**

క్రింద కవుల వరుసను కాలక్రమానుసారంగా గుర్తించండి .

(A) ఆరుద్ర

(B) దాశరథి

(C) తిలక్

(D) శ్రీశ్రీ

(E) అలిశెట్టి ప్రభాకర్

దిగువ ఇచ్చిన ఐచ్చికాల నుండి సరైన సమాధానాన్ని ఎంచుకోండి.

1. (B) , (C), (A), (E)
2. (D), (A), (C), (B), (E)
3. (C), (E), (D), (B), (A)
4. (B), (D), (A), (C), (E)

**Options :**
2268952723718. 1
2268952723719. 2
2268952723720. 3
2268952723721. 4

**Question Number : 237 Question Id : 226895702494 Question Type : MCQ Option Shuffling : No Display Question Number : Yes Is Question Mandatory : No**
**Correct Marks : 5 Wrong Marks : 1**

కింది పరుషాక్షరాలను వరుసగా గుర్తించండి .

(A) ప

(B) ట

(C) చ

(D) క

(E) త

దిగువ ఇచ్చిన ఐచ్చికాల నుండి సరైన సమాధానాన్ని ఎంచుకోండి.

1. (D), (C), (A), (B), (E)
2. (C), (D), (A), (B), (E)
3. (D), (B), (C), (E), (A).
4. (D), (C), (B), (E), (A)

**Options :**
2268952723722. 1
2268952723723. 2
2268952723724. 3
2268952723725. 4

**Question Number : 238 Question Id : 226895702495 Question Type : MCQ Option Shuffling : No Display Question Number : Yes Is Question Mandatory : No**
**Correct Marks : 5 Wrong Marks : 1**

కింది వాటిని జతపర్చండి.

| జాబితా-I | జాబితా-II |
|---|---|
| (A) పొడుపుకథ | (I) పల్లెపాట |
| (B) సామెత | (II) లోకోక్తి |
| (C) జానపదగేయం | (III) నిద్రబుచ్చే పాట |
| (D) జోలపాట | (IV) ప్రహేళిక |

దిగువ ఇచ్చిన ఐచ్ఛికాల నుండి సరైన సమాధానాన్ని ఎంచుకోండి.

1. (A) - (I), (B) - (II), (C) - (III), (D) - (IV)
2. (A) - (IV), (B) - (II), (C) - (I), (D) - (III)
3. (A) - (III), (B) - (I), (C) - (IV), (D) - (II)
4. (A) - (I), (B) - (III), (C) - (IV), (D) - (II)

**Options :**
2268952723726. 1
2268952723727. 2
2268952723728. 3
2268952723729. 4

**Question Number : 239 Question Id : 226895702496 Question Type : MCQ Option Shuffling : No Display Question Number : Yes Is Question Mandatory : No**
**Correct Marks : 5 Wrong Marks : 1**

కిందివాటిలో దాశరథి రంగాచార్య రాసిన నవలలు.

(A) ప్రజలమనిషి

(B) చిల్లరదేవుళ్ళు

(C) మాలపల్లి

(D) అసమర్థుని జీవయాత్ర

(E) జనపదం

దిగువ ఇచ్చిన ఐచ్ఛికాల నుండి సరైన సమాధానాన్ని ఎంచుకోండి.

1. (B) మరియు (E) మాత్రమే.
2. (A), మరియు (C) మాత్రమే.
3. (B) మరియు (D) మాత్రమే
4. (C) మరియు (E) మాత్రమే.

**Options :**
2268952723730. 1
2268952723731. 2
2268952723732. 3
2268952723733. 4

**Question Number : 240 Question Id : 226895702497 Question Type : MCQ Option Shuffling : No Display Question Number : Yes Is Question Mandatory : No**
**Correct Marks : 5 Wrong Marks : 1**

**జాబితా-I**తో **జాబితా-II**ని జతపర్చండి.

| **జాబితా-I** | **జాబితా-II** |
|---|---|
| (A) అమ్మా తెలంగాణమా ఆకలి కేకల గానమా | (I) మిట్టపల్లి సురేందర్ |
| (B) రాతి బొమ్మల్లోన కొలువైన శివుడా | (II) గద్దర్ |
| (C) ఊరు మనదిరా ఈ వాడ మనదిరా | (III) గోరేటి వెంకన్న |
| (D) పల్లె కన్నీరు పెడుతోందో ఈ కనిపించని కుట్రల | (IV) గూడ అంజయ్య |

దిగువ ఇచ్చిన ఐచ్ఛికాల నుండి సరైన సమాధానాన్ని గుర్తించండి.

1. (A) - (II), (B) - (I), (C) - (III), (D) - (IV)
2. (A) - (II), (B) - (I), (C) - (IV), (D) - (III)
3. (A) - (I), (B) - (II), (C) - (III), (D) - (IV)
4. (A) - (II), (B) - (III), (C) - (I), (D) - (IV)

**Options :**

2268952723734. 1
2268952723735. 2
2268952723736. 3
2268952723737. 4